సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక

# చరిత్ర

నిజాన్ని తేల్చి చెప్పే అక్షరానికి భయం ఉండదు



## డా|| పి. వినయ్ కుమార్

సామాజిక అధికార వేదిక చైర్మన్

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

# నేనున్నాను

" ప్రగతిశీల, ప్రతిష్టావంతమైన గ్రామీణ తెలంగాణ నా స్వప్నం "
" ప్రతి బి.సి, ఎస్సి, ఎస్టి & మైనారిటి వర్గాల సామాజిక సాధికారిత నా లక్ష్యం "



## బి.సి, ఎస్సి, ఎస్టి & మైనారిటి వర్గాలు ఏకమైతే మనదే బలమైన వర్గం

నీ పిలుపు వెనుకబడిన వర్గాల వారికి మేల్కొలుపు.....
మీ తలపు బహుజనుల అధికారానికి మలుపు....
మీ పయణం ప్రజా అభ్యుదయం...
మీ ప్రయత్నం సామాజిక న్యాయం.....
సుప్రీం కోర్టులో పోరాడి స్థానిక సంస్థలో
బలం పెంచి 34% రిజర్వేషన్లు తెచ్చిన
సామాజిక అధికార వేదిక ఛైర్మెన్, దళిత మైనారిటి
వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి

**డా॥ పి. వినయ్ కుమార్**

**సామాజిక అధికార వేదిక**

మీ కోసం, మీ వెంటే, మీ తోనే

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

ఓకే ఇదంతా బ్రహ్మాండంగానే

ఉంది మరి సామాజికంగా మనం ఎలా ఉన్నాం ?... ఆరున్నర దశాబ్ధాల క్రితం ఎలా ఉన్నామో ఇప్పటికీ అలాగే ఉన్నామని చెప్పుకోవడానికి మనం నిజంగానే సిగ్గు పడాలి. ఇంకా 'కొన్ని' కులాలు మన దేశాన్ని, దాని గమనాన్ని నిర్ధేశించాలనుకోవడం నిజంగా మన దేశ వెనుకబాటు తనానికి నిలువెత్తు నిదర్శనమే. జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులు ఇతరత్రా అణగారిన వర్గాలు ఇప్పటికీ అభివృద్ధి అందనంత దూరంలో ఉన్నారంటే మనం నిజంగానే తల దించుకోవలసిన తరుణమిది. ఉత్పత్తి రంగాలను తమ నెత్తుటితో ముందుకు తీసుకువెళ్ళే వర్గాలు ఇంకా ఆకలి కేకలేస్తున్నాయి. అక్షరానికి ఆమడ దూరంలో ఉండిపోయాయి. పంచ వర్షప్రణాళికలు.... ఆర్థిక సూత్రాల పథకాలు... రాజకీయ పార్టీల సంక్షేమ పథకాల గారడీలు.... హామీల బుడగలు... ఏవీ కూడా బీసీలకు న్యాయం చేయలేదు. ఒక్క సారి గతం తలుచుకుంటే అంతా విషాదమే... అంతా చీకటే... అంతా అన్యాయమే... అంతా ఘోరమే.

ఎందుకిలా జరిగిందనేది ఒక్కసారి ఆలోచిస్తే అసలు కుట్రలు బయట పడతాయి, అసలు ద్రోహం వెలుగులోకి వస్తుంది. చదువు కొందరికే వరమవుతోంది. ఉద్యోగాలు కొందరికే వరిస్తున్నాయి. రాజకీయ రంగంలోనూ నిర్ధిష్ట వర్గాలదే ఆధిపత్యం. ఏం? వెకబడిన వర్గాల వారు అసలు మనుషులే కారా? వారికీ అందరిలాగే ఆశలూ.. ఆకాంక్షలు ఉండవా? ఉండకూడదా? ఎందుకని దశాబ్ధాల తరబడి బీసీలను అణగదొక్కాలనే చూసారు? ఎందుకని అన్ని రంగాల్లోనూ బీసీలకు కుడి ఎడమల దగా కొనసాగుతూ వచ్చింది? ఎందుకంటే కొన్ని సామాజిక వర్గాల చేతుల్లోనే అధికారం ఉంది కాబట్టి. ఆ కొద్ది మంది చేతుల్లోనే ప్రభుత్వం ఉంది కాబట్టి. ఆ కొందరు చెప్పినట్లుగానే అధికార యంత్రాంగం నడుచుకుంటుంది కాబట్టి. అంబేద్కర్ మహాశయుడి పుణ్యమా అని దళిత సోదరులకు కొంతలో కొంత న్యాయమైనా జరిగింది. మరి బీసీల గురించి పట్టించుకునేది ఎవరు? ఈ ప్రశ్నే వెనుక బడిన వర్గాలకు చెందిన మేథావులు... విద్యావేత్తల మెదళ్లను ఏళ్ల తరబడి తొలిచేసింది.

సామాజిక అధికార వేదిక

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

బీసీలు పిడికిళ్ళు బిగిస్తే.... ప్రపంచమే కదిలొస్తుంది.

రాజ్యాధికారంతోనే బీసీ.. అణగారిన వర్గాల అభ్యున్నతి

“అగ్రకులాల పాలన ఇక చాలు. మన జెండా.. మన అజెండా.. రాజ్యాధికారమే. రాజ్యాధికారం మన హక్కు దాన్ని ఎవరూ బిచ్చమెవ్వరు మనమే సాధించుకోవాలి. అందుకోసం అణగారిన జనులంతా అగ్గిపిడుగులై ఉరకాలి మహా సంగ్రామానికి సమరభేరి మోగించాలి.
స్వతంత్ర భారతానికి ఆరుదశాబ్ధాలు దాటి ఏడేళ్ళు పూర్తవుతుంది. ఆరున్నర దశాబ్ధాల కాలంలో మన దేశం ఆర్ధికంగా ఎంతో కొంత ప్రగతి సాధించిందనడంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. మొన్న చంద్రాయన్.. ఇప్పుడు మంగళయాన్ ప్రయోగాలతో అంతరిక్షంలోనూ మనం అగ్రదేశాలతో సమానంగా దూసుకుపోతున్నామన్నది నిజమే. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో మనం ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా ఉన్నామంటే అది అతిశయోక్తి కానే కాదు.
ఒకప్పటితో పోలిస్తే పారిశ్రామికంగా ఎంతో ముందడుగు వేశాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఫరవాలేదనిపించుకున్నాం.




సామాజిక అధికార వేదిక

సామాజిక అధికార వేదిక

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

# బి.సి. రిజర్వేషన్

చివరకు ఆయన పోరాట ఫలితంగానే బీసీలకు రిజర్వేషన్లు న్యాయబద్ధమేనని సుప్రీం ధర్మాసనం చారిత్ర తీర్పు నిచ్చింది. ఆ క్షణాలు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ శుభపరిణామలు. ఆ తీర్పే బీసీ వర్గాల జీవితాల్లో వెలుగులు నిలిపింది. వారి కళ్లల్లో కాంతులు పూయించింది. అప్పటి నుంచి బీసీల అభ్యున్నతి కొంత మేరకైనా ముందుకు సాగింది. బీసీల హక్కుల కోసం పోరాటమనేది వినయ్ కుమార్‌కు ఊపిరి. ఆ పోరాటం తన తండ్రి... మాజీ కేంద్ర మంత్రి పి.శివశంకర్ నుండి వినయ్ కుమార్ నేర్చుకున్న సమర విద్య. ఆ పోరాటాన్నే వినయ్ తన బాధ్యతగా భావించారు. ఆ భాద్యతే తన జీవితంగా ఆయన గుర్తించారు. ఆ జీవితాన్ని బీసీ అణగారిన వర్గాల హక్కుల పోరాటానికే అంకితం చేయాలని వినయ్ నిర్ణయించుకున్నారు. బీసీల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన శివశంకర్ చలవతోనే మున్నూరు కాపులు బీసీల జాబితాలో చేరారు. రిజర్వేషన్లు... సంక్షేమ పథకాలన్నీ దశాబ్దాల తరబడి అన్యాయమైపోయిన వర్గాలకు చిన్నపాటి అ ఊరట మాత్రమే. అదే పరమార్థం కానే కాదు.







సామాజిక అధికార వేదిక

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

ఈ ప్రశ్నే సంవత్సరాల తరబడి బీసీల గుండెల్లో సునామీలు సృష్టించింది. ఈ ప్రశ్న బీసీ మేథావుల్లో ఒక నిర్ణయానికి దారి తీసింది. ఎవరి యుద్ధం వాళ్లే చేసుకోవాలి. మన కోసం మన హక్కుల కోసం ఎవరో వచ్చి పోరాటాలు చేయరు. మన హక్కుల కోసం ఎవరో వచ్చి త్యాగాలు చేయరు. అందుకే మన పోరాటం మనమే చేసుకోవాలని ఎందరో బీసీ యోధులు తమ జీవితాలనే అంకితం చేశారు. వాళ్లందరినీ బీసీ సమాజం అంతా తమ గుండెల్లో దాచుకుంటుంది.

గుర్తుందా?

విద్య...ఉద్యోగాల్లో డబ్బున్న సామాజిక వర్గాలే అవకాశాలను తన్నుకుపోతున్న రోజుల్లో సమాజంలో అన్నింటా వెనుక బడిన బీసీలకు అన్యాయం జరుగుతోందని ఎలుగెత్తి చాటడమే కాకుండా... వారి అభ్యునకనతికి పిడికిళ్లు బిగించిన యోధుడు వినయ్ కుమార్. బీసీలకు జనాభా లెక్కల్లో దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి తీరాల్సిందేనని ఏళ్లతరబడి పోరాడిన వీరుడు వినయ్ కుమార్. ఆ పోరాటానికి పాలక పక్షాలు కలిసి రాకపోతే ఏకంగా దేశంలోనే సర్వోన్నతమైన సుప్రీం కోర్టులోనే న్యాయ పోరాటం చేసిన వినయ్ కుమార్ అవిశ్రాంతంగా పోరాడుతూనే వచ్చారు.



సామాజిక అధికార వేదిక

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

# బి.సి.  అధికారం ఎప్పుడు

స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకూ రాష్ట్రంలో ఎన్నో ఎన్నికలు జరిగాయి. ప్రతీ ఎన్నికల్లో గెలిచిన రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని ఉర్పాటు చేశాయి. ఆ పార్టీలు నాయకత్వాల ఇష్టాను సారం ముఖ్యమంత్రులూ పీఠాలెక్కారు. కొందరు రెండు సార్లు...మూడు సార్లూ ముఖ్యమంత్రులయ్యారు. ఒక్కే ఒక్క సారి మాత్రమే దళిత వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారు. మిగతా అన్ని సార్లూ జనాభాలో అల్ప సంఖ్యాక సామాజిక వర్గాలకు చెందిన నేతలే ముఖ్యమంత్రులయ్యారు. జనాభాలోనే అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలకు చెందిన నేతల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఈ ఆరుదశాబ్దాల్లో మన రాష్టానికిముఖ్యమంత్రి కాలేదు. ఎందుకని?

ఏం బీసీ నేతలకు రాష్టాన్ని పరిపాలించే దక్షత లేదా?

ఏం బీసీ నేతలకు ప్రజల నుంచి మద్దతు లేదా?

చక్కటి పరిపాలన అందించే మేథ లేదా బీసీలకు?

ఏం బీసీ వర్గాలు అంత పనికిరానివా?

ఎందుకని ఎప్పడూ అగ్రకులాలే అగ్రపీఠం దక్కించుకోగలుగుతున్నాయి? బీసీల ఓట్లతో...బీసీ వర్గాల మద్దతుతో..బీసీ ప్రజల అండ దండలతో అధికారాన్ని దక్కించుకుని ప్రభుత్వాలు ఏర్పాటు చేసే ప్రధాన రాజకీయ పార్టీలు ఎప్పడూ అగ్రకులాలకే పగ్గాలు అప్పగిస్తారు ఎందుకు?

ఈ మతలబు తేలాలిపుడు.

ఈ రహస్యం బట్టబయలు కావాలిపుడు.

ఈ అనుమానాలు పటాపంచలైపోవాలిపుడు.

ఇన్నేళ్ల ఈ కుట్ర బద్దలవ్వాలిపుడు. ఈ కుట్రను ఇంత పకడ్బందీగా అమలు చేస్తున్న వారి మనసులు బయట పడాలిప్పడు. తక్కువ సంఖ్యలో ఉన్న వర్గాలపై పెత్తనం చెలాయించే రాజకీయాలు ఏ విధంగా ప్రజాస్వామికమో తేలాలిపుడు.

అవి అంత తేలిగ్గా తేలవు.

అవి అంత తొందరగా బయట పడవు.

కుట్రలను...కుతంత్రాలనూ మనమే తుత్తునియలు చేయాలిపుడు

సామాజిక అధికార వేదిక

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

# బి.సి. రాజ్యాధికారం



మరి బీసీలకు...అణగారిన వర్గాలకు కావల్సిందేంటి? శివశంకర్ ఎప్పుడూ దాని గురించే చెప్పేవారు.ఇప్పుడూ వినయ్ కుమార్ అదే నినాదంతో ముందుకు పోతున్నారు. అదే రాజ్యాధికారం. ఔను బీసీ..అణగారినవర్గాలు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుంటేనే ఇన్ని దశాబ్ధాల అన్యాయానికి సమాధానం చెప్పచ్చు.

అప్పడే ఈ వర్గాలకు అన్ని రంగాల్లోనూ న్యాయ బద్ధంగా దక్కాల్సిన వాటా దక్కుతుంది.

ఆ దిశగా బీసీలంతా చేయి చేయి కలిపి....కదనానికి కదం తొక్కి విజయ పతాక ఎగరేయాలని వినయ్ కుమార్ పిలుపునిస్తున్నారు. రాజ్యధికారం దక్కించుకునే వరకు విశ్రమించనే వద్దని ప్రతీ ఒక్కరికీ ఆయన కర్తవ్య బోధ చేస్తున్నారు.

పోరాడితేకానీ హక్కులు రావు, పోరాడితేనే అధికారమూ వస్తుంది.
పోరాడ్డానికి కావల్సింది పిడికెడు గుండెల్లో పిడుగులాంటి ధైర్యం ఉండాలి.
బీసీ యోధుల్లో ధైర్యానికి కొదవలేదు, గుండెల నిండా గంధకం కూరుకున్న
ప్రతీ యోధుడూ లక్ష్యాన్ని గురి పెట్టిన తుపాకీ వంటి వాడే, ఇపుడు చేయాల్సింది యుద్ధమే.
ఇపుడు కావల్సింది అధికారమే,అందుకు ప్రతీ ఒక్కరూ కదం తొక్కాల్సిందే.

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

# బి.సి, ఎస్సి, ఎస్టి & మైనారిటి
# వర్గాలు ఏకమైతే మనదే బలమైన వర్గం



**సామాజిక అధికార వేదిక**

మీ కోసం, మీ వెంటే, మీ తోనే

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

ఇంత అన్యాయాన్ని చూశాక....

ఇంతటి ఘోరాన్ని పరిశీలించాక...

ఇంతటి అసమానతను గమనించాక....

ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే ఎలా?

సామాజిక అధికార వేదిక

అందుకే వినయ్ కుమార్ పిలుపునిస్తున్నారిపుడు. బీసీలు తమ రాజ్యాన్ని తామే పరిపాలించుకోవాలి. అందుకు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడమే మార్గం. అంతకు మించి అడ్డదారులు..దొంగదారులు మనకు అవసరం లేదని వినయ్ కుమార్ అంటున్నారు. ఒక్కో నీటి బిందువు కలిసి పాయగా మారి.... అటు వంటి పాయలు కలిసి ఏరుగా ఎదిగి... ఎన్నో ఏరులు కలిసి కాలువగా...కాలువలు...నదిగా జలవిశ్వరూపం ఎత్తినట్లే...ఒక్కో బీసీ యోధుడూ కలిసి... సమూహంగా ఎదిగి జన ప్రభంజనమై ఎగసి రాజ్యధికారాన్ని రాజమార్గంలో సొంతం చేసుకోవాలని వినయ్ కుమార్ పిలుపునిస్తున్నారు.

రాజ్యాధికారం వస్తేనే.....ప్రభుత్వంలో బీసీలు ఉంటేనే.....

అణగారిన వర్గాల ఇళ్లల్లో సుఖశాంతులు వెల్లి విరుస్తాయి.

మొత్తం సమాజమే అభివృద్ధితో కళ కళలాడుతుంది. ఎందుకంటే బీసీలు...అణగారిప వర్గాల పాలనలో అన్ని సామాజిక వర్గాలకూ ప్రాధాన్యత ఉంటుంది. అన్ని సామాజిక వర్గాలకూ న్యాయం జరుగుతుంది. వివక్షత లేని వ్యవస్థను ఆవిష్కరించుకోవడానికైనా బీసీలు రాజ్యధికారిన్ని చేజిక్కించుకోక తప్పదు. ఈ క్రమంలో అగ్రకులాల మద్దతూ కూడగట్టుకోవాలి. బీసీల ద్వారానే అసమనాతలు లేని వ్యవస్థ ఏర్పాడుతుందని....అప్పడే ప్రజాస్వమ్యం ఆరోగ్యకరంగా మెరుస్తుందని అందరికీ నచ్చచెప్పాల్సిన బాధ్యత ప్రతీ బీసీ యోధుడిపైనా ఉందని వినయ్ కుమార్ ఉద్ఘాటిస్తున్నారు.

ఇపుడిక మన ముందున్నది లక్ష్యసాధనే...

ఏ రాజ్యమైనా సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే...ఆ రాజ్యంలోని మెజారిటీ ప్రజలు చేతుల్లో పరిపాలన ఉండాల్సిందే. ఆ దిశగా ఒక్కో ముందడుగు వేద్దాం. జ్యోతిరావు పూలే వంటి మహానుభావలు అడుగుజాడల్లో...విజయమే లక్ష్యంగా పిడికిళ్లు బిగిద్దాం. అంతిమ విజయం మనదే.ఎ ఎందుకంటే ధర్మానికి గెలవడమొక్కటే తెలుసు. మనది ధర్మపోరాటం కాబట్టి విజయపతాకనెగరేసేది మనమే. అపుడు పాలన పగ్గాలూ మన చేతుల్లోనే ఉంటాయి. కానీ... అనుక్నుది సాధించే వరకు మాత్రం అప్రమత్తంగానే ఉండాలి.

సామాజిక అధికార వేదిక

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర

## مادروطن کے گم ہونے کا ''جشن'' کیسا......؟



ڈاکٹر ونے کمار

## అనురాగ సంగమం







## అభివృద్ధి లేకే విభజన వాదం

- తెలంగాణ ఏర్పాటు తప్పదు
- హైదరాబాద్ ఉమ్మడి రాజధాని వద్దు..
- కుదరదన్న సీమాంధ్ర విద్యార్థి ఎమ్మెల్యేలు

హిమాయత్‌నగర్,న్యూస్‌లైన్: అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను పట్టించుకోకపోవడం వల్లే తెలంగాణ ప్రాంతంలో విభజన వాదం ప్రారంభమైందని.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయని పరిస్థితి ఏర్పడిందని పలువురు అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లో మాజీగవర్నర్ పి.శివశంకర్ నివాసంలో 'యూత్‌అసెంబ్లీ'కార్యక్రమం జరిగింది. జేఎన్‌టీయూ, ఓయూ విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ అసెంబ్లీలో ఇటు తెలంగాణతోపాటు అటు సీమాంధ్రకు చెందిన విద్యార్థులు శాసనసభ్యుల పాత్ర పోషించి కార్యక్రమాన్ని రక్తికట్టించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఆరుదశాబ్దాల ఉద్యమాలతో సాధించుకోబోతున్న తెలంగాణ బిల్లులో అనేక లోపాలున్నాయని, తెలంగాణ గడ్డపై ఉన్న హైదరాబాద్‌ను 10 ఏళ్లపాటు ఉమ్మడి రాజధానిగా ఉంచాలనడం సబబుకాదన్నారు. దీనికి సీమాంధ్ర విద్యార్థి ఎమ్మెల్యేలు స్పందిస్తూ నాయకుల ఉదాసీనత కారణంగా రాష్ట్ర విభజన అనివార్యమైందని, అయితే ఇప్పటికిప్పుడు హైదరాబాద్‌పై హక్కును వదులుకోవడమంటే కుదరదని, సీమాంధ్రకు రాజధాని ఏర్పాటు జరిగేవరకు ఉమ్మడిగా ఉండి తీరాల్సిందేనని తేల్చిచెప్పారు. కాగా ఈ యూత్‌అసెంబ్లీకి స్పీకర్‌గా తెలంగాణ టీసీ ఉద్యమకారుడు డాక్టర్ వినయ్‌కుమార్, డిప్యూటీ స్పీకర్‌గా ప్రొ.సుధాకర్ వ్యవహరించారు. విద్యార్థి జేఏసీ నాయకులు కరుణాకర్ రెడ్డి, శ్రీకాంత్,రాజేష్‌ఖన్నా, స్వామిపటేల్, సురేందర్‌గౌడ్, శేఖర్, రాజేష్ పటేల్, కరాటే రాజా, అంజనేయులు, ప్రభాకర్, శ్రీనివాస్,అంజి తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రజ్యోతి** 1-1-2014

## ఆంధ్ర, తెలంగాణ విద్యార్థులతో 'యూత్ అసెంబ్లీ'

హిమాయత్‌నగర్: హైదరాబాద్‌ను బూచీగా చూపి పెట్టుబడుదారులు సృష్టించిన కృత్రిమ పోరాటమే సమైక్యాంధ్ర ఉద్యమమని తెలంగాణ విద్యార్థులు స్పష్టం చేసారు. హిమాయత్‌నగర్‌లో డా. పుంజాల వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం యూత్ అసెంబ్లీ నిర్వహించారు. తెలంగాణ, సీమాంధ్ర విద్యార్థులు ఇందులో పాల్గొని విభజన పరిణామాలపై మాట్లాడారు. సీమాంధ్ర ప్రాంత విద్యార్థులు అంజిబాబు, ప్రభాకర్, శ్రీనివాస్, శేషయ్య తదితరులు మాట్లాడుతూ బిల్లులో అనేక లోపాలున్నాయని, విద్య, ఉద్యోగాలు, నీళ్లు తదితర కీలక అంశాలపై స్పష్టతలేదని, విభజన రెండు రాష్ట్రాలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా కేంద్రం సవరణలు చేయాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ విద్యార్థులు క్రిషాంక్, కరాటేరాజు, గంపా వేణుగోపాల్, ఆంజనేయులు, స్వామి వివేక్ పటేల్, కరుణాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ విద్య, ఉపాధి, ఉద్యోగాలు, నీళ్లు, నిధులు ఇలా అన్ని విషయాల్లో అన్యాయం జరిగినందునే తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం చేపట్టారని, విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో విద్యా సమస్యలు, హక్కుల సాధన కోసం విద్యార్థి ఉద్యమాలు సమష్టిగా కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## پادری اور اس کی قرآن سوزی کی دھمکی

**مذہب نہیں سکھاتا آپس میں بیر رکھنا**



## వెనుకబడిన తరగతుల్లో లోపమెక్కడ?



> టీసీనేతల్లో ఉన్న అనైక్యత, విభేదాలు, ఇతరత్రా కారణాలున్నందున విశ్వాస బిల్లో అంతా ఏకం కావాలి. దీనికి ఏ ఒక్కరితో పరిమితం కాదు. ఇప్పటికైనా టీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైనది. జాతి ప్రయోజనాలే ప్రధాన్యంగా పనిచేసి జాతి ప్రదాతలుగా మారాల్సిన అవసరం ఉన్నది.

-డాక్టర్ పి. వినయ్ కుమార్

## ఇరు ప్రాంతాల సమస్యలనూ పరిష్కరించాలి

### మాక్ అసెంబ్లీలో విద్యార్థుల మనోగతం



మాట్లాడుతున్న వినయ్‌కుమార్

**హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే:** సీమాంధ్రతో పాటు తెలంగాణలోని సమస్యలనూ పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఇరు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అభిప్రాయపడ్డారు. సీమాంధ్ర ఉద్యమంలో పెట్టుబడిదారుల ప్రమేయం ఉందని కొందరు పేర్కొన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని డాక్టర్ వినయ్‌కుమార్ (కేంద్ర మాజీమంత్రి పి.శివశంకర్ తనయుడు) నివాసంలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. స్పీకర్‌గా వినయ్‌కుమార్ వ్యవహరించారు. ఎమ్మెల్యేల పాత్రల్లో క్రిషాంక్, స్వామి వివేకానంద పటేల్, తాళ్లపల్లి సురేందర్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, రాజేశ్, శ్రీకాంత్, బాలాజీ (జె.ఎన్.టి.యు.)లతో పాటు సీమాంధ్ర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ప్రభాకర్, అంజి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర విభజన అంశం పతాకస్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఇంకా సమైక్యం అంటూ వాదించడంలో అర్థం లేదని వీరు అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో విభజన బిల్లుపై చర్చించటం ద్వారా ఇరు ప్రాంతాలకు ప్రయోజనాలు చేకూరే అవకాశం ఉందని పేర్కొన్నారు. సీమాంధ్రకు కావల్సిన వనరులను, సౌకర్యాలను ప్రస్తావించి సాధించుకోవాలని, ఇందుకు తెలంగాణ ప్రాంతం నుంచి సంపూర్ణ సహకారం లభిస్తుందని పలువురు పేర్కొన్నారు.

# సామాజిక అధికార వేదిక

మీ కోసం, మీ వెంటే, మీ తోనే





**K.Anil Kumar**

Managing Director


Stv SANDESH

ప్రతిమాట విలువైనది-ప్రతి దృశ్యం అరుదైనది

**Sandesh Media House Pvt. Ltd.**

Plot no 12, H NO.8-2-269/5/12,
Street No.1, Sagar Society, Road No.2 Banjara Hills,
Hyderabad -34, Ph No: 040-32216162
email us : info@sandeshtv.com

**www.sandeshtv.com**

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక

చరిత్ర